
వైఎస్ఆర్
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 31 అక్టోబర్ 2025





## స్వగ్రామంలో ప్రజాదర్బార్

**చిన్నమండెం అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



గురువారం మండలంలోని బోరెడ్డిగారిపల్లి గ్రామంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తక్షణమే పలువురు అధికారులను ఆదేశించారు. పలు సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారాన్ని అందించిన మంత్రి ప్రజల్లో విశేష విశ్వాసాన్ని నెలకొల్పారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ పరిష్కారమే ప్రధానంగా ప్రతి సమస్యకు తక్షణ స్పందన, పరిష్కారమే లక్ష్యం చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రిగారికి పలువురు నాయకులు దుశలవలతో పుష్పగుచాలతో ఘనంగా సన్మానించారు.

## కుందూలో పెరిగిన నీటి ప్రవాహం

**దువ్వూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

నంద్యాల కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో కుందూ నదిలో నీటి ప్రవాహం పెరిగింది. గురువారం రాజోలి వద్ద 40వేల 295 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తుందని అధికారులు తెలిపారు. బుధవారం 30వేల క్యూసెక్కులు ఉండగా గురువారానికి 40వేల 295 క్యూసెక్కులకు పెరిగి సాయంత్రానికి నిలకడగా కుందూ నది ప్రవహిస్తోంది. దీంతో కుందూ నది పరివాహక గ్రామాలలో కొన్ని పంటలు ముంపునకు గురయ్యాయి. ఎప్పటికప్పుడు కుందూ నదిలో నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.



# డాక్టర్లు అందుబాటులో ఉండాలి : కలెక్టర్

**మదనపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరింత పరిశుభ్రత పాటించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పి. టి. యంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారులను సిబ్బందిని ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం పి. టి.యంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతిరోజు ఓపి ఎంత మంది వస్తున్నదని, ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నారని, సెకండ్ మెడికల్ ఆఫీసర్ క్యాంపు ఎక్కడ ఉన్నదని, వారి లైవ్ లొకేషన్ చిత్రాలను పంపాలని,వైద్య ఆరోగ్య సిబ్బంది పని తీరు, రక్త పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేస్తున్నారా లేదా, డయాబెటిస్, హైపర్ టెన్షన్ తదితర సంబంధిత వ్యాధిగ్రస్తులు ఎంతమంది వస్తున్నారని, ప్రజలకు అవసరమయ్యే అత్యవసర మందులు కొరత ఏవేవి ఉన్నాయని తదితర అంశాలను డాక్టర్ మహమ్మద్ అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పవర్ బ్యాకప్ ను, వ్యాక్సింగ్ గది, ఇన్ పేషంట్ రూమ్,లేబర్ రూమ్ లో యంత్రాలు, పరికరాలు పనితీరును, బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ ను పరిశీలించి మలేరియా, టిబి, డెంగ్యూ కేసులు ఎన్ని ఉన్నాయని తెలుసుకున్నారు. కొత్తపల్లి కు చెందిన వెంకటరమణ పేషెంట్ ను పలకరిస్తూ ఏ సమస్య పైన వచ్చారని అడగగా బాబుకు అనారోగ్యం దగ్గు, జలుబు, జ్వరం కారణంగా వచ్చామని తెలుపగా వారి వద్ద ఉన్న చీటీలను పరిశీలించి ఇందులో నీ టెస్టులు ఇక్కడే చేశారా లేదా బయట చేయించారని అడగగా, టెస్టులన్నీ ఇక్కడే చేశారని వారు తెలిపారు. బాబుకు అంగన్వాడి స్కూల్ కు పంపుతున్నారా, అక్కడ భోజనం, గుడ్లు, పౌష్టికాహారాన్ని అందిస్తున్నారా అడగగా తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమయ్యే మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులపై దృష్టి సారించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సేవలు మిగిలిన సేవలు కంటే ప్రజలకు అత్యవసరమని చాలా ఉన్నతమైన సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహమ్మద్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సులు తదితరులు పాల్గొన్నారు.



రోగులను విచారిస్తున్న కలెక్టర్

మైనర్ బాలికపై అత్యాచారం కేసులో

# యువకునికి 20 ఏళ్లు జైలు శిక్ష

**పోస్కో కోర్టు తీర్పు**

**బాధితురాలికి లక్ష రూపాయలు పరిహారం**

**అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు ఆదేశం**

**రాజంపేట, అక్టోబర్ 30, ప్రభాతవార్త**

ఓ మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి పోస్కో కోర్టు 20 ఏళ్ల జైలు శిక్ష, పదివేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. అంతేకాకుండా అత్యాచారానికి గురైన బాలికకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ ను కోర్టు ఆదేశించింది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పీటీఎం పోలీస్ స్టేషన్‌పరిధిలోని ఒక మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, అత్యాచారం చేసినట్లు పూల నరేందర్ రెడ్డిపై బాధితురాలి తండ్రి 29.11.2023న అప్పటి ఎస్ఐ డి. రవీంద్ర బాబు కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు పిటిఎం పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్దయ్యగారి పల్లెకు చెందిన పోస్కో కేసు నమోదు చేశారు. ఈ కేసు దర్యాప్తు నుండి శిక్ష పడే వరకు స్పెషల్ పోస్కో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి. మోహన కుమారి, తొలి దర్యాప్తు అధికారి మదనపల్లి డి.ఎస్.పి కె. కేశప్ప, చార్జిషీట్ దాఖలు చేసినమరో డీఎస్పీ జి. ప్రసాద్ రెడ్డి, ప్రస్తుత డీఎస్పీ మహేంద్ర, సీఐ వెంకటేశ్వర్లు,కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎం. మురళీధర్, చిత్తూరు కోర్టు లైజనింగ్ అధికారి టి.సి. సాయి సుధాకర్ లు కేసు విషయంలో చిత్తశుద్ధితో పనిచేశారు. వాదోపవాదాలు విన్న తర్వాత పోస్కో న్యాయమూర్తి ఎం.శంకర్రావు నిందితుడు పూల నరేందర్ రెడ్డికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 10000 రూపాయలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూజిల్లాలో మహిళలు, పిల్లల రక్షణే తమ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. నేరం రుజువు చేయడంలో అద్భుతంగా పని చేసిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి కఠిన శిక్షలు తప్పవని ఈ సందర్భంగా ఆయన గట్టిగా హెచ్చరించారు.



శిక్ష పడ్డ పూల నరేందర్ రెడ్డి

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి





**సుండుపల్లె, అక్టోబర్ 30, ప్రభాతవార్త :**

సరిహద్దులను గుర్తించి ప్రజలకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రాజంపేట జాయింట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన పేర్కొన్నారు.వివరాలలోకి వెళితే గురువారం ముడుంపాడు పంచాయతీలోని యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి జలాశయం పింఛా ప్రాజెక్ట్ నిర్మించేందుకు1954లో అనుమతులు వచ్చాయి,ఈ ప్రాంతంలో పాత గొందిపల్లి గ్రామం ఉండేదని ఈ గ్రామంలో నివసించే ప్రజల సొంత పట్టాభూములను 60 సంవత్సరాల క్రితం 300 ఎకరాలను ప్రజల నుండి ప్రభుత్వం తీసుకొని ప్రాజెక్టు నిర్మాణం చేపట్టే క్రమంలో వారి భూములు ముంపు క్రిందకు వస్తాయని పునరావాసం కింద 1972లో అప్పటి జిల్ల కలెక్టర్ గోపాలకృష్ణన్ గ్రామస్తులకు ఫారెస్ట్ అటవీ భూమిని ఒక్కో కుటుంబానికి నివాసం ఉండేందుకు10 సెంట్లు భూమి తోపాటు 5 ఎకరాలు చొప్పున 400 ఎకరాలను కేటాయించినట్లు మా పూర్వీకులు తెలిపారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కళ్లే రెడ్డప్ప తెలిపారు.అదే క్రమంలో అటవీశాఖ భూమిని రెవిన్యూ శాఖకు ఇచ్చి ఉంటారని, అయితే రెవెన్యూ రికార్డులలో పాత గొందిపల్లి ప్రజలకు పునరావాసం కింద ప్రభుత్వం కేటాయించిన 400 ఎకరాల భూమి ఆర్ఓఆర్ లో లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూ రి సర్వే లో (రిజర్వుడ్ ఫారెస్ట్) లో ఉన్నట్లు తేలడంతో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్ భావన,రాజంపేట డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ గురవయ్య,అన్నమయ్య జిల్లా ఏడి భరత్ కుమార్, తాహసిల్దార్ మెహబూబ్ చాంద్,అన్నమయ్య జిల్లా సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్,సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసులు,రేంజర్ వై.సి రెడ్డి,లు సంయుక్తంగా ప్రజలకు కేటాయించిన 400 ఎకరాల సరిహద్దు రాళ్ళను పరిశీలించి,ముడుంపాడు గ్రామంలో రెవెన్యూ భూమిని కలిపేందుకు ప్రత్యేక పరికరాలతో సర్వేర్లు సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన స్వయంగా పరిశీలించి గోపాల కృష్ణాపురం గ్రామ ప్రజలకు రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ జీవోలను రద్దు చేయాలి

**ఏఎంసి అధ్యక్షుల పదవీ కాలాన్ని మూడేళ్లకు పెంచాలి**

**అన్నమయ్య జిల్లా ఏఎంసి చైర్మన్ల డిమాండ్**



సమావేశంలో పాల్గొన్న అన్నమయ్య జిల్లా ఏఎంసీ చైర్మన్లు

**పీలేరు అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

వ్యవసాయ మార్కెట్ కమిటీల నిర్వహణ కోసం గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోలను రద్దు చేయాలని, ఏఎంసి చైర్మన్ల పదవీ కాలన్ని 1 నుంచి 3 ఏళ్లకు పెంచాలని అన్నమయ్య జిల్లా ఏఎంసీ చైర్మన్లు డిమాండ్ చేశారు. గురువారం పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి అధ్యక్షతన అన్నమయ్య జిల్లా స్థాయి ఏఎంసీ చైర్మన్ల సమావేశం పీలేరులో జరిగింది. ఈ సందర్భంగా పీలేరు, మదనపల్లె ఏఎంసీ చైర్మన్లు పురం రామమూర్తి, మంగల శివరామ్ రాయల్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఏఎంసీ అధ్యక్షులకు ప్రోటోకాల్ సౌకర్యాన్ని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోవారు. అధ్యక్షుల గౌరవ వేతనాన్ని నెలకు రూ.25 వేలకు పెంచాలని, ప్రకటిత ప్రాంతాల్లో రైతులు, వ్యాపార వర్గాలకు అందుబాటులో ఉండేందుకు, పర్యటనలు చేయడానికి అధ్యక్షులకు వాహన సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేసుకున్నారు. వాల్మీకిపురం ఏఎంసి అధ్యక్షులు చంద్రమోళి మాట్లాడుతూ జాతీయ, రాష్ట్ర రహదారుల్లోని టోల్ గేట్లలో ఏఎంసి అధ్యక్షులకు బోల్ ఫీజు మినహాయింపు ఇవ్వాలన్నారు. కమిటీల ఆదాయంలో కనీసం 25 శాతం స్థానిక కమిటీల అభివృద్ధి పనులకు ఖర్చు చేసేలా చైర్మన్లకు అనుమతులు ఇవ్వాలన్నారు. రాయచోటి ఏఎంసి చైర్మన్ అన్నంపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కమిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, ప్రస్తుతం కమిటీ అధికారులు చెప్పినట్లు పాలన సాగుతున్నందున్న పాలకమండలి సూచనలకు విలువలేకండా పోయిందని చెప్పారు. అక్కిరెడ్డిపల్లి ఏఎంసీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీల్లో మౌలిక సదుపాయాల కోసం నిధులు లేనప్పుడు సిఎంఎఫ్ నిధుల నుంచి రుణ సదుపాయం పొందడానికి అవకాశం కాశం కల్పించాలని అన్నారు. కలికిరి ఏఎంసి అధ్యక్షులు మాలతి మాట్లాడుతూ కమిటీల పరిధిలో ఉన్న పంటలను కొనుగోలుకు ఏఎంసీలను ప్రొక్యూర్మెంట్ ఏజన్సీగా నియమించాలని ఇందువలన కమిటీ పాలకమండలి సభ్యులు రైతులకు దగ్గరయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. త్వరలో జిల్లా స్థాయిలో కమిటీ అధ్యక్షుల సమావేశం, రాష్ట్ర స్థాయిలో అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో పీలేరు కమిటీ డైరెక్టరు కిషోర్ నాయుడు, మదనపల్లి డైరెక్టర్లు లక్ష్మీపతి, కే. బాబు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలను పరిశీలించిన తహసిల్దార్

**దువ్వూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



కుందూ నదిలో ఎక్కువ నీటి ప్రవాహం ఉండటంతో కుందునది పరివాహక గ్రామాలైన నేలటూరు, పెద్ద జొన్నవరం, మాసనపల్లె, కానగోడూరు గ్రామాల్లో మండల తాసిల్దార్ సంజీవరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్ లు విఆర్వోలతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతం కుందులో 40 వేల క్యూసెక్కులు ఉన్నందున ఎటువంటి ప్రమాదం ఉండదని ఇంకా పెరిగితే వివిధ రకాల పంటలు మునిగిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. కానుగూడూరులో మునిగిపోయిన మల్లెపూల తోటలను ఆయన పరిశీలించారు. వీఆర్వోలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. నీరు తగ్గిన తర్వాత ఏ ఏ పంటలు ఎంత నష్టపోయాయో వివరాలు సేకరించాలన్నారు. అలాగే గ్రామాల్లో ఎవరి ఇళ్ళకైనా నష్టం జరిగితే వాటి వివరాలను కూడా పొందపరచాలని తెలిపారు. ఆయన వెంట వీఆర్వోలు శోభ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమం కోసమే జగనన్న ఆరాటం

**పులివెందుల,అక్టోబర్ 30 ప్రభాత వార్త:**



కార్యకర్తలతో మాట్లాడు తున్న ఎంపీ అవినాష్ రెడ్డి

రాష్ట్రంలోనీ ప్రతి కార్యకర్త సంక్షేమం కోసమే మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరాటమని, మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంతో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత స్పష్టమవుతుందని కడప జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం స్థానిక జగన్ క్యాంప్ కార్యాలయం నందు ఎంపీ నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజాదర్బార్‌కు చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి పట్టణాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తల సమస్యల విన్న అనంతరం వారితో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా అన్ని విధాల వారిని ఆదుకుంటా ఎవరు అధైర్య పడవద్దు అని అన్నారు. ప్రతి కార్యకర్త సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ఐడీ కార్డులను ఇవ్వడం జరుగుతోందని ప్రజల తరుపున ఎంతవరకైనా పోరాడటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో పేద ప్రజలకు ఆరోగ్య సేవలు దూరం చేస్తోంది అని ప్రవేటికరన కానివ్వకుండా ప్రజల తరుపున ఎంతవరకైనా పోరాడటానికి వైకాపా సిద్దంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను బాధితులకు అండగా ప్రభుత్వం

**నెల్లూరు జిల్లాలో పరామర్శ, సాయం పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి**

**పులివెందుల అక్టోబర్ 30, ప్రభాత వార్త :**

మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన నెల్లూరు జిల్లా ప్రజలను ఆదుకునేం దుకు ప్రభుత్వం యుద్ధప్రా తిపదికన చర్యలు చేపట్టిందనీ శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి ఫరుక్ , కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణా రెడ్డిలతో కలిసి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కావలి పట్టణం, 1వ వార్డు, మద్దూరుపాడులోని టిడ్కో గృహాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు.పునరావాస కేంద్రాల్లోని నిర్వాసిత కుటుంబాలకు నిత్యావసర సరుకులతో పాటు, 25 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3000 చొప్పున అందజేశారు. తుఫాను వల్ల జరిగిన పంట నష్టం మరియు ఆస్తి నష్టాలను వెంటనే అంచనా వేసి, వారికి తగిన పరిహారం అందించ డానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సహాయక చర్యలను వేగవంతం చేశామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే తాగునీరు, విద్యుత్ సరఫరాలను పునరుద్ధరిం చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు మంత్రులు, సీనియర్ అధికారులను ప్రభావిత జిల్లాలకు పంపారని తెలిపారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు నాణ్యమైన ఆహారం, వైద్య సదుపాయాలు అందించాలని అధికారులను ఆదేశించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## కన్నుల పండుగగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**బద్వేలు అర్బన్ ,అక్టోబర్ 30 , ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ కొండ అవధూత ఆశ్రమం గోవిందయ్య మఠం నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానం లో గురువారం కలియుగ దైవము కలియుగ వైకుంఠం వాసుడు శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి జన్మనక్షత్ర సందర్భంగాశ్రవణా నక్షత్రం రోజునస్వామివారికి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల శ్రవణా నక్షత్రం రోజున కార్యక్రమం నిర్వహిస్తారు. కళ్యాణ దాతలు రామనబోయిన పుల్లయ్య సతీమణి కృష్ణమ్మ వారి కుమారుడు మురళి , సతీమణి సునీత వారి కుమారుడు దీక్షిత ఆలివెల్ దీక్షిత్ కృష్ణ అభిరాం సాయిల ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది ప్రధాన అర్చకులు రమేష్ శర్మ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బాద్దిరేడ్డి వెంకటరామిరెడ్డి , మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ ఈవో రామలింగారెడ్డిలు తెలిపారు,



## రక్షణ గోడలను పరిశీలించిన నీటి సంఘాల అధ్యక్షులు

**దువ్వూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఇడమడక గ్రామం వద్ద భారీ వర్షాలకు అలాగే కేసీ కెనాల్ లో నీటి ప్రవాహం పెరగడంతో 244.120 కిలోమీటర్ వద్ద పడిపోయిన రక్షణ గోడను గురువారం నీటి సంఘాల అధ్యక్షులు మరియు కేసీ కెనాల్ అధికారులు పరిశీలించారు. నీటి ప్రవాహానికి రక్షణగా ఉంచిన గోడ పడిపోవడంతో వాటిని ఏ విధంగా మరమ్మత్తులు చేయాలి అనే విషయాలపై అధికారులతో చర్చించారు. ప్రస్తుతం రాజోలి వద్ద నుండి కేసీ కాలువకు నీరు విడుదల కాకపోయినా ఆళ్లగడ్డలో ఉన్న కేసీ కాలువ పైప్ ద్వారా నేరుగా నీరు రావడంతో సుమారు 700 క్యూసెక్కుల నీరు కేసీ కెనాల్ కాల్వలో ప్రవహిస్తుంది. ఈ నీటిని తగ్గించేందుకు కేసి కాలువ అధికారులు పలు చర్యలు చేపట్టారు. పూర్తిగా నీరు తగ్గిన తర్వాత పడిపోయిన రక్షణ గోడ వద్ద ఇసుక బస్తాలు నింపేందుకు చర్యలు తీసుకోవాలని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్షుడు ద్వార్షల గురివి రెడ్డి అధికారులకు సూచించారు. తక్షణం మారమ్మత్తు పనులు చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రక్షణ గోడ ప్రాంతంలో ఇసుక బస్తాలు నింపేందుకు ఇసుక అలాగే ఖాళీ సిమెంట్ సంచులను సేకరించాలని తెలిపారు. రక్షణ గోడను పరిశీలించిన వారిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు కోనేటి హరినాథ్, ఖాజీపేట నీటి సంఘం అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, ఏఈలు జమాల్ వల్లి, పవన్ కుమార్ రెడ్డి, గురు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కీటకజనిత వ్యాధులపై అవగాహన

**బద్వేలు, అక్టోబర్ 30, ప్రభాతవార్త**




నియోజకవర్గం గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోగల మహేశ్వర్ రెడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ శరత్ చంద్ర, సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు కీటకజనిత వ్యాధుల గురించి మరియు పరిసర, వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. దోమలను ప్రారంభ దశలోనే అరికడితే అనగా ఈ నీటి నిలువలలో దోమలు గుడ్లు పెట్టి అవి లార్వా ప్యూప అడల్ట్ దోమగా అభివృద్ధి చెంది అవి మనల్ని కుడితే ఇలాంటి జ్వరాలు వచ్చే అవకాశాలు ఉంటాయి కనుక మన ఇంటి చుట్టూ ప్రక్కల మన పాఠశాల చుట్టుపక్కల నీటి నిలువలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె వెంకటసుబ్బయ్య ఏఎన్ఎం ఎస్ కరీమున్ ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, సుజాత, ఆశ రాములు ఉమాదేవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 590ను రద్దు చెయ్యాలి

**ఎడ్యుకేషన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త :**



ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలని, పిపిపి విధానంతో బడుగు, బలహీన, వర్గాల పేద వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, గురువారం నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ విశ్వేశ్వరనాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్ఎస్ వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ మాట్లాడుతూ. పులివెందుల,మార్కాపురం ఆదోని, మదనపల్లి, నర్సీపట్నం, అమలాపురం, పాలకొల్లు, బాపట్ల, పెనుగొండ, పార్వతీపురం, 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వం పిపిపి పేరుతో ప్రైవేటీకరణ చేసి రాష్ట్రంలోని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్రలో భాగంగా వైద్య విద్యను నిర్వీర్యం చేస్తూ, జీవో నెంబర్ 590 తీసుకొచ్చిందని, దానిని నిలుపుదల చేయాలని కోరారు. లేనియెడల తీవ్రస్థాయిలో ఆందోళనలన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కన్వీనర్ ఒరుగంటి నాగేంద్రబాబు,జిల్లా నాయకులు ప్రియాన్స్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**సిద్దవటం అక్టోబర్ 30 ప్రభాతవార్త**



పిజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలని కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పిజీఆర్ఎస్‌పై రెవిన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పిజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసిన ఫిర్యాదుదారులతో చరవాణిలో మాట్లాడారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు రెవిన్యూ శాఖ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే గోల్డెన్ రికార్డ్స్, రీసర్వేపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. రీసర్వే జరుగుతున్న గ్రామాలలో గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి రైతులకు రీసర్వే పట్ల సర్వేయర్లు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు, డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, మండల సర్వేయర్ సోమశేఖర్, విఆర్ఓలు పాల్గొన్నారు.

## ఉల్లి రైతులకు నష్ట పరిహారం అందించాలి

**కలసపాడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**



మండలంలోని ఉల్లి రైతులు తుఫానుకు ఉల్లి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఒక్క ఎకరానికి సుమారుగా 50 వేల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. అంతేకాకుండా చేలోనే ఉల్లి దెబ్బతినిందన్నారు. అధికారులు పట్టించుకోని రైతులకు నష్టపరిహారం వచ్చేలా చేయాలని కోరుకుంటున్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**కలసపాడు, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

మొందా తుఫాను వల న దెబ్బతిన్న పంటలకు ప్రతి ఎకరాకు నష్టపరిహారం ఇవ్వాలని కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి సునీల్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మొందా తుఫాను ఐదు రోజులుగా కురుస్తున్నటువంటి వర్షం కారణంగా కలసపాడు మండలంలోని అన్ని గ్రామాలలో ఎక్కువగా వరి దెబ్బతిన్నది. పిడుగుపల్లె, దగ్గర టమోటా ఒక ఎకరాకు లక్ష రూపాయలు ఖర్చు చేసి ఎనిమిది ఎకరాలు సాగు చేసుకున్నారు. ఎనిమిది ఎకరాల గాను ఎనిమిది లక్షల రూపాయలు నీటి పాలైపోయిందని. ప్రతి గ్రామాల్లో. మొక్కజొన్న వరి, టమోటా,మిర్చి, రామాపురం, తంబళ్లపల్లె, సింగరాయపల్లె, తెల్లపాడు బ్రాహ్మణపల్లె రాజుపాలెం పుల్లారెడ్డిపల్లె, ముదిరెడ్డి పల్లె లింగారెడ్డి పల్లె, మొక్కజొన్న తడిసి మొలకలు వచ్చాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి. ప్రతి రైతు కూడా న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**




తుఫాను ప్రభావం రైతులు తీవ్రంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని రాజాసాయపేట, చిన్న యరసాల, తోకలపల్లి తిమ్మారెడ్డిపల్లి, సూరి సిద్దు పల్లి, టేకూరు దమ్మనపల్లి పులివీడు, ఎక్కువగా మొక్కజొన్న పంటలు, వరి పంటలు కూడా బాగా దెబ్బ తినడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ పోరుమామిళ్ల మండలం పైన ప్రత్యేక దృష్టిసారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## ప్రతి కుళాయికి నీరు

### పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

**పోరుమామిళ్ల రూరల్, అక్టోబర్ 30 ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల పట్టణంలో 14 వ వార్డులోని కొత్త కుమ్మరి వీధిలో మోటర్ కాలిపోయి వార్డులోని ప్రజలకు నీటి సమస్య ఎక్కువ ఉండడంతో వార్డులోని ప్రజలు మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి కొత్త మోటరు కొత్త పంపు తెప్పించి నీటి సరఫరా పునరుద్ధించారు. వార్డులోని ప్రతి కులాయికి నీరు రావడంతో వార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని యనమల సుధాకర్ హామీ ఇచ్చారు.



## ఆవులను రోడ్లపైకి తోలరాదు : ఎస్ఐ

**పెనగలూరు అక్టోబరు 30 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గోవులను పెంచే యజమానులు వాటిని రోడ్లపై తోలడం నేరమని ఎస్సై రవి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గోవులను పెంచే యజమానులు వాటిని ఇళ్ల వద్దనే ఉంచుకోవడగా లేక పొలాలకు తీసుకెళ్లి చూసుకోవాలన్నారు. గోవులను రోడ్లపైన తోలడం వలన నిత్యం ఎన్నో ప్రమాదకరమైన సంఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. శనివారం నుండి పెనగలూరు బస్టాండు ప్రాంతంలో ఆవులు సంచరిస్తే వాటిని తిరుపతి గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు.

## మొంథా తుఫాన్‌తో అతివృష్టి

**తంబళ్లపల్లె అక్టోబర్ 30 ప్రభాతవార్త ః**



గత వారం రోజులుగా మండలంలో మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసి తంబళ్లపల్లె మండలానికి తూర్పున గల ప్రాజెక్టులు, చెరువులు నిండి పరవళ్ళు తొక్కి టమోటా, వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలు అతివృష్టితో నష్టపోగా మండల కేంద్రానికి తూర్పు ప్రాంతంలోని చెరువులకు వర్షాలు కురవక సాగునీటి సౌకర్యం లేక అనావృష్టితో అరకొరా నీరు చేరడంపై సాగునీటి ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్య కురుస్తున్న వర్షాలకు పెద్దేరు ప్రాజెక్టు, చిన్నేరు ప్రాజెక్ట్, దబ్బులగుట్టపల్లి ప్రాజెక్టు, గుండ్లపల్లి, గోపి దిన్ని, రా చెరువు, బయ్యమ్మ చెరువు, కొటాల చెరువు, అన్నగారిపల్లె ఆనకట్ట, కుంటలు నిండి మొరవ పోయి నీటితో కళకళలాడుతున్నాయి. అయితే తూర్పు ప్రాంతంలోనే కోటకొండ చెరువు, బాలిరెడ్డి చెరువు, కన్నెమడుగు చెరువు, ఈదల చెరువులకు అరకొర నీరు చేరాయి. తంబళ్లపల్లె మండలంలో ఓవైపు అతివృష్టి మరోవైపు అనావృష్టి తాండవిస్తోంది. వ్యవసాయ అధికారులు రైతులకు వరి, వేరుశెనగ,మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు, టమోటా,కర్బూజ, గుమ్మడి, పశుగ్రాసం, పచ్చి రొట్టె విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సబ్సిడీలో అందించి వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని మండల చెరువుల సంఘ అధ్యక్షుడు మరియు పెద్దేరు ఛైర్మన్ కొటాల శివకుమార్, ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డిలతో బాటు ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

## రైతులను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

### - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన ప్రతిసారి ఆదుకుంటామని చెప్పి రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చకుండా కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి పరిపాలనలో ఇప్పటికే మూడు దఫాలుగా అకాల వర్షాలు, అధిక వర్షపాతం లేదా తక్కువ వర్షపాతం వల్ల పంటలు నష్టపోయిన రైతులకు అన్ని రకాలుగా ఆదుకుంటామని చెప్పి చివరకు మోసం చేయడమే సిఎం చంద్రబాబు నైజం అన్నారు. గతంలో నష్టపోయిన పంటలకు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి అధికారులు నివేదిక ఇచ్చిన ఇంతవరకు ఆదుకోలేదని విమర్శించారు. తుఫాను ప్రభావం వల్ల రాష్ట్రంలో 20 లక్షల ఎకరాలకు పైగా పంటలు నష్టపోయి లక్షల మంది రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంతటి విపత్తు పరిస్థితులలో కూడా ప్రచార ఆర్భాటాలే తప్ప రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదన్నారు. తక్షణమే మొంథా తుఫాన్‌ను జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆర్థిక సహాయం అందించి తిరిగి రైతులు కోలుకునేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో వైసిపి నాయకులు బాణా వెంకట కొండారెడ్డి మహిళా నేతలు సుభద్రమ్మ కళావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**లక్కిరెడ్డిపల్లి : అక్టోబర్ 30 ప్రభాత వార్త**



రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డు ఛైర్మన్ ఎస్.ఎం.డి షఫీ నాయక్ పేర్కొన్నారు. గురువారం ఆయన అన్నమయ్య జిల్లా పీలేరు నందు జరిగిన జిల్లా మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా మార్కెట్ యార్డుల అభివృద్ధి, రైతులకు కల్పించాల్సిన మెరుగైన సదుపాయాలు ,పారదర్శక వ్యవస్థపై చర్చ నిర్వహించారు. రైతుల ఉత్పత్తులపై సరైన గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటామని రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా మార్కెట్ యార్డు చైర్మన్లు పాల్గొన్నారు.

## పంట పొలాల పరిశీలన

**ముద్దనూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రాజగురువాయ పల్లె, తిమ్మాపురంలో గ్రామాలలో రబీ సీజన్లో రైతులు సాగు చేసిన సెనగ, పొద్దు తిరుగుడు, కంది వంటి తదితర పంటలను గురువారం నాడు డాట్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ, కృషి విజ్ఞాన కేంద్రం ప్లాంట్ పెథాలజీ శాస్త్రవేత్త డాక్టర్ మాధురి, సైన్స్ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సి యాస్మిన్ పంటలను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శనగ పంటలో రైతులు ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా జాగ్రత్త తీసుకోవాలని, పంటలలో తుఫాను ప్రభావం వల్ల అధికంగా చీడపీడల సమస్య ఎక్కువగా ఉందని అధికారుల సూచనలతో సస్యరక్షణ చర్యలు చేపట్టి నివారించుకోవచ్చని సూచించారు. అనంతరం రైతులకు పంటల సాగుపై పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది సందీప్,సుధాకర్, సుధ, టిడిపి మండల అధ్యక్షులు చింతా శివ రామిరెడ్డి,ప్యాక్స్ సొసైటీ ఛైర్మెన్ రాజుల సురేంద్ర నాథ్ రెడ్డి , రైతులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగం మరువలేనిది..

**ముద్దనూరు,అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



దేశ సేవలో అమరవీరులు త్యాగం మరువలేనిదని గురువారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సిఐ దస్తగిరి పేర్కొన్నారు. దేశ రక్షణ కొరకు అమరవీరులు వారి ప్రాణాలను పణంగా పెట్టి దేశ సేవకు వారి ప్రాణాలను అడ్డుపెట్టి అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి సిఐ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఓబులేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం

**మైదుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

మైదుకూరు మండలంలోని పప్పనపల్లి పంచాయతీ పరిధిలోని ఓబులాపురం గ్రామ పరిధి పొలాల్లో గత రెండు నెలలుగా వర్షపునీరు పొలంలో పారుతున్న విద్యుత్తు లైన్ల వైర్లు చాలా తక్కువ స్థాయిలో ఉండి పొలంలో రైతులు తిరిగేందుకు కూడా ఇబ్బందికరంగా ఉన్న రైతులు వనిపెంట విద్యుత్ అధికారులకు తెలియజేసిన సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నించకపోవడం చాలా దారుణమని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మాడిశెట్టి. సహదేవ్, పట్టణ అధ్యక్షుడు కానాగూడూరు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టాలను పరిశీలించి భరోసా కల్పించిన శాస్త్రవేత్తలు





**మైదుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట శాస్త్రవేత్తలు మరియు ఉద్యాన శాఖ జిల్లా అధికారి సతీష్, మండలాల ఉద్యాన శాఖ అధికారులు వివిధ గ్రామాలలోని అరటి, ఉల్లి, జామ, మిరప, వంగ, చామంతి పంటలను పరిశీలించి పంటలో నష్ట తీవ్రతను అంచనా వేయడం జరిగింది. ముఖ్యంగా అరటి తుఫాన్ తీవ్రత వల్ల చెట్లు గెలలతో పాటు ఒరిగిపోయి తీవ్ర నష్టాన్ని కలిగించింది. పంట కోతకు వచ్చిన సమయంలో జామ పంట పూర్తిగా నీట మునిగింది. ఉల్లి కూడా పూర్తిగా నీట మునిగి మళ్లీ పోవడం జరిగింది. మిరప, వంగ పంటలులలో పూత పిందె అధిక నీటి నిలువ వల్ల పూర్తిగా రాలిపోయాయి. పంటలో కొమ్మలు ఎండి కుళ్ళు తీవ్రత కనిపిస్తుంది. దీని నివారణకు మెగ్న షింగం సర్ఫేట్ 2గ్రా లీటర్ల నీటికి కలిపి తేమ పూర్తిగా ఆరిన తర్వాత పంట పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి మరియు 19119:19 లేదా 13:0:45 లేదా మరియు పంటలపై పిచికారీ చేసుకోవాలి.ఎండు తెగులు నివారణకు 3గ్రా కాపర్ ఆర్సీ క్లోరైడ్ లేదా మెటలాక్సిల్ మాబోజెబ్ 2 గ్రా/లీ కలిసి మొక్కల మొదళ్ళ పొయ్యాలి. అంటే జామ, ఉల్లి, చేమంతి పంట నష్ట తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఉద్యాన శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు సంయుక్తంగా నష్ట పరిహారాన్ని గణన చేసి సంబంధిత శాఖలను నివేదిక ఉందచేసి నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కె వి కే వనిపెంట అధిపతి డాక్టర్ యం.బాలకృష్ణ,జిల్లా ఉద్యాన శాఖ అధికారి సతీష్, డా. బి. ఎస్. కాంతిశ్రీ, శ్రీనివాసుల రెడ్డి,రామకృష్ణ, ఉద్యానశాఖ అదికారులు మరియు సంబందిత వి.హెచ్.ఎలు మరియు రైతులు పాల్గొన్నారు.

## భారతీయ ప్రజాసేవ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మాబు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త**



భారతీయ ప్రజాసేవ పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా రాయపాటి మాబును నియమిస్తూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్వి రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకంతో పార్టీ కడప జిల్లా అధ్యక్షులుగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్వి రమణారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో నెలకొన్న ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు అధికారులను ప్రజలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు నాయకుల సూచనలు సలహాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## వృద్ధుడిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**మదనపల్లి క్రైమ్ అక్టోబర్ 30 ప్రభాతవార్త.**

ఆర్టీసీ బస్సు వృద్ధుని ఢీకొన్న సంఘటన గురువారం మదనపల్లిలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధునికి తిరుపతి రూయ ఆసుపత్రి లో చికిత్సలు అందిస్తున్నారు. పోలీసులకు కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం చంద్రమాకుల పల్లికి చెందిన వెంకటప్ప (70) మదనపల్లెలో ఉంటున్నాడు. గురువారం ఉదయం ఇతను టౌన్ బ్యాంక్ సర్కిల్ వద్ద నిలబడి ఉండగా పుంగనూరు నుంచి మదనపల్లికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటప్ప తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన ఇతన్ని 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, చికిత్సలు అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందంటూ తిరుపతికి రిఫర్ చేశారు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వైసిపి కల్చరల్ వింగ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్‌గా నియామకం


**రామసముద్రం,అక్టోబర్ 30 ప్రభాతవార్త**



మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు పనిచేస్తున్న మండల సీనియర్ వైసీపీ నాయకులు కోనంగి వెంకటరమణ కి వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి జిల్లా పదవి వరించాయి. ఈ నేపథ్యంలో మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వెంకటరమణ కి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోనంగి వెంకటరమణ మాట్లాడుతూ ఈ పదవి బాధ్యతలకు సహకరించిన మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి,మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు, వైసీపీ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ ఆదేశాల మేరకు సమస్యలు కొరకు కృషి చేస్తామన్నారు.

## ఉచిత పంటల భీమా చేయించడంలో విఫలం

**మదనపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**



సంతకాలు చేస్తున్న దృశ్యం

రైతులకు ఉచిత పంటల బీమా చేయించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి నిషార్ అహ్మద్ తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు రచ్చ బండ కార్యక్రమం ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మదనపల్లి రూరల్ మండలం పోన్నూటిపాలెం, వేంపల్లి,చికిలబైలు పంచాయితీల్లో నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాలకు మదనపల్లి నియోజక వర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ వెలుగు చంద్ర రెడ్డమ్మ, వైసీపీ నాయకులు దండు శేఖర్ రెడ్డి, మయూరి రఘు నాథరెడ్డి, ఖాజాపీర్, పారాసి, బయన్న,చంద్ర, చలపతి, జగన్నాథ్ రెడ్డి, నాగరాజు, అక్కుల్ రెడ్డి, రమేష్, శివారెడ్డి, వైస్ ఎంపీపీ రమణ, యూనిస్, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మొంథా తుఫాను నేపథ్యంలో పంట నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల పిపిపి విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తోందన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మైదుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**

మైదుకూరు పట్టణ కడప రోడ్డు మేధా డిఫెన్స్ అకాడమి కళాశాల నందు అర్బన్ సిఐ కె.రమణారెడ్డి, విద్యార్థుల తో సమావేశం ఏర్పాటు చేసి యువత గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, అలాగే సోషల్ మీడియా, ఇంటర్నెట్, మొబైల్ ( అధునాతన ఆయుధాలు) లను ఎక్కువ ఉపయోగించరాదని మరియు యువత టూ వీలర్‌పై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సమావేశంలో మేధా కళాశాలల డైరెక్టర్ నరసింహులు, ప్రిన్సిపల్ రాజారెడ్డి, ఇతర అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**చిట్వేలి, అక్టోబర్ 30,ప్రభాతవార్త:**



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి నెలలో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని గురువారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు తనిఖీ చేశారు. పిల్లలకు ఏర్పాటు చేయవలసిన మోలిక సదుపాయాలు, భద్రత సంబంధిత విషయాలను విద్యాశాఖ అధికారులు ఖాజా మొయిద్దీన్, ఈశ్వరయ్య మరియు హెచ్ఎం దుర్గరాజు తో చర్చించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సూపరిడెంట్ రవి, ఉపాధ్యాయులు ఆదినారాయణ, రాజశేఖర్, కాలేషా, మహేశ్వర, వెంకటసుబ్బయ్య, సతీష్, సిఆర్ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డిపోలో రిలే నిరాహార దీక్షలు

**మైదుకూరు, అక్టోబర్ 30, ప్రభాతవార్త:**



జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఎదుర్కొనుచున్న సమస్యలను పరిష్కరించాలని డిపిటిఓని గత ఆరు నెలలుగా విజ్ఞప్తి చేస్తున్న పరిష్కారం చేయడం లేదని దాదాపుగా రెండు నెలల కిందట సమస్యల పరిష్కారం కొరకు జిల్లా కార్యదర్శి మెమరాండం సమర్పించిన చర్చలకు పిలవకుండా సమస్యలు పరిష్కరించకుండా మొండి వైఖరి వహించి ఉద్యోగస్తులకు అన్యాయం చేస్తున్నారు. ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిధులను బహిష్కరించి మైదుకూరులో గేట్ మీటింగ్ వంటి నిరసన కార్యక్రమాలు చేసినప్పటికీ నియంతృత్వ వైఖరితో మొండిగా వ్యవహరిస్తున్నారు. ఏ.పి.పి.టి.డి గుర్తింపు సంఘంగా అతిపెద్ద సంఘంగా మెమొరండం సమర్పిస్తే చర్చలకు పిలవకుండా సమస్యలను పెడచెవన పెట్టి ఉద్యోగస్తులను వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అందువల్ల జిల్లావ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుటారు. సంస్థ నియమ నిబంధనలు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ వి.యస్. రాయుడు, గ్యారేజ్ కార్యదర్శి వై.యస్. రాయుడు, ట్రెజరర్ ఎన్.యస్.రాయుడు,అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధ్యక్షులుగా మూలె సంజీవరెడ్డి

**ప్రొద్దుటూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త**



భారతీయ ప్రజాసేవ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులుగా మూలె సంజీవరెడ్డిని నియమిస్తూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్వి రమణారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకంతో పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్వి రమణారెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు పరిష్కారం కొరకు కృషి చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అధికారులను ప్రజలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు నాయకుల సూచనలు సలహాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేస్తానని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల భద్రత పెంపొందించడమే లక్ష్యం


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్

**మదనపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త**

మదనపల్లి పట్టణం నందు నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఐ కమ్యూనిటీ హాల్లో నమస్తే ప్రోగ్రాం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు. పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులు, వెంట్రుకలు అమ్ముకునేవారు, సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్, ప్లాస్టిక్ ఇనుప వస్తువులు కొనుగోలు చేసే వారు, గుజిరి యాజమాన్యులు, కవర్లు ఏరుకునే కార్మికులందరి భద్రత, గౌరవం, కలిగించేందుకు కేంద్ర ప్రభుత్వం నమస్తే ప్రోగ్రాం ద్వారా అందిస్తున్న పథకాలు గురించి అవగాహన కల్పించారు. నమస్తే ప్రొఫైలింగ్ మదనపల్లి కేంద్రంగా డాక్టర్ స్వాతి చక్రపాణి నవజీవన్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ చూస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఈ కేటగిరీలకు సంబంధించిన వాళ్ళు ప్రొఫైల్ చేయించుకోవాలని సందేహం ఉన్నవారు 8186099919 నెంబర్ సంప్రదించాలని మున్సిపల్ కమిషనర్, నమస్తే ప్రోగ్రాం మూడు రాష్ట్రాల కోఆర్డినేటర్, నవజీవన్ డివిజినల్ మేనేజర్ మారుతీ ప్రసాద్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్య క్రమంలో చిత్తూరు కోఆర్డినేటర్ రమణ, రాజంపేట కోఆర్డినేటర్ సుభద్ర, పుత్తూరు ఆర్డినేటర్ కవితా రాణి, అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్. జివిఎస్ బాబు, మదనపల్లి కోఆర్డినేటర్ డాక్టర్ స్వాతి చక్రపాణి , అన్నమయ్య జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కన్వీనర్ షేక్ ముబారక్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకట సుబ్బయ్య, మున్సిపల్ ఏ ఈ కృష్ణవేణి , మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి చలపతి నాయుడు, జాయింట్ సెక్రటరీ దేవేంద్ర , ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి తిరుమలప్ప , ప్రొఫైలింగ్ స్టాఫ్ వినీత, ప్రసన్న, పవిత్ర,పల్లవి, మమత, జయశ్రీ, దాదాపు 400 మందికి పైగా పారిశుద్ధ్య కార్మికులు , గుజరి యజమానులు, వేస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ పిక్చర్స్ పాల్గొన్నారు.



## వాలీబాల్ జట్టుకు ప్రోత్సాహకం



రాయచోటి టౌన్, అక్టోబర్ 30, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా అండర్ 19 వాలీబాల్ జట్టుకు గత పది రోజులుగా వాలీబాల్ క్యాంపు నిర్వహించబడింది. ఈ క్యాంపులో శిక్షణ తీసుకుంటున్న వాలీబాల్ క్రీడాకారులకు మూడు పూటలా భోజన వసతులు చిన్నమండెం మండలం వడ్డేపల్లికు చెందిన పల్లపు చందు, మరియు పల్లపు పునీత్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్‌లు గౌస్, రామాంజులు, పీడీ వీరాంజనేయులు, సీనియర్ క్రీడాకారులు ప్రసాద్, ఫైజు,క్రిష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## అసలే ధర లేదు.. ఆపై అధిక వర్షాలు



తొండూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త :

మండలంలోని గ్రామాలలో ఉల్లి సాగుచేసిన రైతులను ప్రభుత్వా నిర్లక్ష్యంతో పకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న ఉల్లి రైతులను ఆదుకోవాలని మండలంలోని ఉడవగండ్ల, సంతకోవూరు, ఇనగలూరు, కృష్ణంగారిపల్లె ప్రాంతాల్లో తుఫానుకి ప్రభావితమైన పరిశీలించిన సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి రాములు మాట్లాడుతూ ఇప్పటిదాకా గిట్టుబాటు ధర లేక అల్లాడిపోయిన ఉల్లి రైతుల కష్టాలు పుండు మీద కారం చల్లినట్టు మొంత తుఫాను ఉల్లి రైతుల ఆశలపై వర్షం నీటిని చల్లింది ఆరుగాలం శ్రమించి ఎకరాకు దాదాపు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి మద్దతు ధర లేకపోయినా మధ్యలో ఆపలేక కాపాడుకుంటూ వచ్చిన పంట నీళ్ల పాలయింది. కనీసం పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి లేదని గతంలో ప్రభుత్వం మద్దతు ధర క్వింటా 1200 రూపాయలుగా ప్రకటించినప్పటికీ జిల్లాలో ఇప్పటివరకు ఒక్క కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా నిద్రపోతున్న ప్రభుత్వం మేలుకొని ఎకరానికి లక్ష రూపాయలు పంట నష్టం కింద ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉల్లి రైతులతో ఆందోళన రాష్ట్ర సచివాలయ గేట్లు తాకుతుందని, ఉల్లి రైతులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా ఉపాధ్యాయుని మాకు కేటాయించండి



పాఠశాల ముందు నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

చిట్వేలి, అక్టోబర్ 30, ప్రభాతవార్త:

మా పాఠశాల ఉపాధ్యాయున్ని తిరిగి మాకు కేటాయించాలని నక్కలపల్లి గ్రామస్తులు గురువారం ప్రాథమిక పాఠశాలకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల కమిటీ చైర్మన్ భువనేశ్వరి, సర్పంచ్ ప్రతినిధి మద్దిన చంద్రమోహన్ మాట్లాడుతూ 30 మందికి పైగా విద్యార్థులు ఉన్న తమ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధుల్లో ఉండగా, ఒకరిని సమీప ఊరికి కేటాయించారన్నారు. నూతన డీఎస్సీ నియామకాల తదుపరి మా పాఠశాల ఉపాధ్యాయుడు తిరిగి విధుల్లో చేరుతారని మండల విద్యాశాఖ అధికారులు తెలపడంతోనే మేము అంగీకరించామన్నారు. సొంత నిధులతో వాలంటరీని నియమించుకుని పిల్లలకు పాఠాలు చెప్పిస్తున్నామన్నారు. కాగా నూతన అధ్యాపకుల నియామకం జరిగినప్పటికీ మా పాఠశాల ఉపాధ్యాయున్ని తిరిగి నియమించడంలో జాప్యం చేస్తున్నారని వాపోయారు. బోధన బాగుంటుందని మా పిల్లలందరిని ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ఇక్కడే చేర్పామని, ప్రస్తుతం ఉపాధ్యాయుడు లేకపోవడంతో చదువులు కుంటుపడుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు. దీనిపై అధికారులు స్పందించి మా ఉపాధ్యాయుని తిరిగి కేటాయించుకుంటే పాఠశాలకు పిల్లలు రారని, తలుపులు తెరిచేది లేదని గ్రామస్తులు ముక్తకంఠంతో తెగేసి చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




నిమ్మనపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలం లోని పలు పాఠశాలల్లో ఘనంగా రాజ్యాంగ దినోత్స వం నిర్వహించారు. రాజ్యాంగ దినోత్స వ వేడుకలుపురస్కరించుకుని మండల స్థాయిలో వ్యాచ రచన, వక్తృత పోటీలు ఎంఇఓ కార్యాలయం నిమ్మనపల్లి నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు ఈ పోటీల్లో మొదటి విజేత: కె.శృతి , పదవ తరగతి, జడ్పీ హైస్కూల్ నిమ్మనపల్లి (తెలుగు), రెండవ విజేత: పార్థసారథి , ఎనిమిదవ తరగతి జడ్పీ హైస్కూల్ రెడ్డివారిపల్లి, మూడవ విజేత: సంధ్య 9వ తరగతి జడ్పీ హైస్కూల్ బండ్లపై, వ్యాసరచన పోటీల్లో మొదటి విజేత: జి చరిత్ర శ్రీ, పదవ తరగతి జడ్పీ హైస్కూల్ నిమ్మనపల్లి (తెలుగు) రెండవ విజేత: సానియా, పదో తరగతి జడ్పీ హైస్కూల్ నిమ్మనపల్లి (తెలుగు) మూడవ విజేత: బి దీపిక, 9వ తరగతి, జడ్పీ హైస్కూల్ నిమ్మనపల్లి (తెలుగు)ఈ విద్యార్థులందరూ మదనపల్లి నియోజ వర్గం స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మదనపల్లి నందు నిర్వహించబడే పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పద్మావతమ్మ, నారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందు బాటులో ఉంటా..

సుండుపల్లె,అక్టోబర్ 30, ప్రభాతవార్త :

వ్యవసాయ సహకార సంఘం సొసైటీ బ్యాంకు చైర్మన్ గా బెల్లాల.రమణయ్య, డైరెక్టర్లుగా మాలేపాటి.సురేషనాయుడు మరియు పెద్దసిద్దయ్య వీరు సొసైటీ కార్యాల్నయలో గురువారం ఎన్నికల అధికారిచే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి కోసం రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తామని తెలిపారు. కష్టపడి పని చేసే కార్యకర్తలకు పార్టీ పదవులు అందజేయడం ద్వారా టీడీపీ పార్టీ నిబద్ధతను మరోసారి రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్ళే రెడ్డప్ప, శివరాం నాయుడు, ఎల్వి రమణ,మోహన్ బాబు నాయుడు, కిరణ్ నాయుడు, ప్రసాద్ రాజు, రెడ్డి రాణి, కూటమి నాయకులు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. జగన్మోహన్ రాజుకు, కళ్ళే రెడ్డెప్పకు కృతజ్ఞతలు తెలియజేసారు.



## మొంథా తుఫాను ప్రభావంతో సుందరయ్య కాలనీ

# నేటికీ మురికినీటిలోనే...

### తక్షణమే వృక్ష సర్పాల నుండి తమను కాపాడాలని మొరపెట్టుకుంటున్న బాధితులు



గుడిసెలోనికి వచ్చిన వర్షపునీరు



వర్షపునీటికి తోడుతున్న మహిళ

ప్రొద్దుటూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త

మొంథా తుఫాను ప్రభావంతో గడిచిన నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీలో ఇప్పటికి నీటిలోనే కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి అధిక వర్షపాతంతో కాలనీ చుట్టూ నీరు నిలువ ఉండడమే కాకుండా ఆ నీరు ఇళ్లల్లోకి చేరడంతో ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయి ఆ నీటిలో విషపు పురుగులు తిరుగుతుండడంతో పిల్లలు పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఒకపక్క చెబుతున్న ప్రొద్దుటూరు పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న సుందరయ్య కాలనీలో ఉన్న పరిస్థితులను చూసేందుకు ఏ ఒక్క అధికారి తొంగి చూడలేదంటే అధికారుల అలసత్వం అర్థమవుతుంది ఇప్పటికైనా కాలనీలోని నీటిని తొలగించి భవిష్యత్తులో కాలువల నిర్మాణం చేపట్టి నీరు చేరకుండా శాశ్వత పరిష్కారం చేయాలని బాధితులు అధికారులను మొరపెట్టుకుంటున్నారు.

**అయ్యా సారూ. . . మురికి నీటి నుండి మమ్ములను కాపాడండి మొరపెట్టుకుంటున్న బాధితులు**

గత వారం రోజులుగా కూర్చున్న వర్షాల వల్ల మా కాలనీలోకి వర్షపు నీరు చేరి ఇళ్లలోకి ప్రవేశించాయని తక్షణమే ఆ నీటిని తొలగించి మమ్ములను విష సర్పాల నుండి రక్షించాలని స్థానిక నాయకులు వనం చిన్న గంగాధర్ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ వాసులు అధికారులను మొరపెట్టుకున్నారు. మురికినీరు నిల్వ ఉండడంతో అనేక రకాలైన విష ప్రభావం చూపే జంతువుల వల్ల తమకు ప్రమాదం ఏర్పడుతుందని వాపోయారు నీటిలో తిరగడం వల్ల కాళ్లకు పుండ్లు గా ఏర్పడి రోగాల బారిన పడుతున్నామని తెలిపారు. తమను ఓటర్లుగానే చూస్తారు తప్ప తమకు ఎలాంటి మౌలిక వసతులు నాయకులు కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటిని తొలగించి



కాలువలు నిర్మించి సమస్యకు పరిష్కారం చూపేలా కృషి చేయాలని అధికారులను మొరపెట్టుకున్నారు.



## ఏపీఎస్పీ బెటాలియన్‌లో ఓపెన్ హౌస్



సిద్దవటం అక్టోబర్ 30 ప్రభాతవార్త

విద్యార్థులకు అత్యాధునిక ఆయుధాల పట్ల అవగాహన అవసరమని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ ఆనంద రెడ్డి తెలిపారు. పోలీస్ అమర వీరుల వారోత్స వాల్లో భాగంగా గురువారం కమాండెంట్ ఆదేశాల మేరకు 11వ బెటాలియన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరికారికరాలను ప్రదర్శించారు. వాటియొక్క పనితీరుపై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో 650 విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్/ డి.ఎస్.పి కె వెంకటరెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్, పి రాజశేఖర్, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు, ఏఆర్ఎస్ఐ లు మరియు పోలీస్ అమరవీరుల కుటుంబాలు సిబ్బంది, ఆర్మ్మరర్ గ్రూపు సిబ్బంది, బెటాలియన్ యూనిట్ జడ్పీ హై స్కూల్, భాకరాపేట జడ్పీ హై స్కూల్, మాధవరం 1 హ్యాపీ కిడ్స్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాల లెక్చరర్‌కు పిహెచ్‌డి ప్రధానం

### అభినందించిన చైర్మన్ రామ్మోహన్ రెడ్డి

మదనపల్లి అక్టోబర్ 30 ప్రభాతవార్త



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తుంది చాపిరెడ్డి నాగార్జునకు పిహెచ్‌డి ప్రధానం చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ డా. చాపిరెడ్డి నాగార్జున రసాయన శాస్త్ర విభాగంలో లెక్చరర్ గా పనిచేస్తున్నారని ఆయన పలు అంశంపై పరిశోధన చేసి పీహెచ్.డి పట్టా పొందారు. ఈ పరిశోధనలో భాగంగా ఆయన 5 అంతర్జాతీయ జర్నల్స్ లో పత్రాలు ప్రచురించారు. ఆయన పరిశోధనకు మార్గదర్శకత్వం వహించిన ప్రొ. ఇల్లా రామకాంత్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరిశోధనలో విజయం ఆదిత్య సంస్థ ప్రతిష్ఠను మరింతగా పెంచిందన్నారు. ఎం. నాగమల్ల రెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల, మరియు శాస్త్రీయ ఆసక్తితో సాధించిన ఈ విజయానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపల్ డా. పి. రాయుడు మాట్లాడుతూ అధ్యాపకులు ఉన్నత విద్యా రంగంలో సాధించిన ఈ విజయంతో కళాశాల గౌరవం మరింత పెరిగింది" అని పేర్కొన్నారు. అనంతరం లెక్చరర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎస్ విభాగాధిపతి అమరనాథరెడ్డి పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

పీలేరు అక్టోబర్ 30 ప్రభాతవార్త:

నడిమి కండ్రిగ సుధాకర్ బాబు అధ్యక్షతన నేడు పీలేరు రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పీలేరు చుట్టుపక్కల ప్రజల మనోభావాలు గౌరవించి పీలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీ నేపథ్యంలో మదనపల్లి జిల్లాగా ప్రకటిస్తున్న వేళ ప్రధాన నగరాలైన చిత్తూరు రాయచోటి తిరుపతి మదనపల్లి ప్రాంతాలకు అతి దగ్గరగా ఉన్న అందరికీ సౌకర్యవంతమైన పీలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తే ఆయా శాఖల కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు అన్ని ప్రభుత్వ సేవలు సకాలంలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని పీలేరు చుట్టూ పది మండలాలకు రెవిన్యూ డివిజన్ అవసరాన్ని ప్రభుత్వం ఆలోచించి సరియైన నిర్ణయం తీసుకోని పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి మల్లెల జాకీర్, MDPS ముల్లంగి చంద్రయ్య,భారతీయ అంబేద్కర్ సేన, పూలకుంట శ్రీనివాసులు, మాలమహానాడు,ధరణి కుమార్, జెట్టే మల్లికార్జున ఐక్యవేదిక, గుర్రం నారాయణ, రామాంజులు రామ్నాజులు,దీతీలీనీ బద్దే భానుప్రకాష్, కాంగ్రెస్ డబ్బా శ్రీకాంత్,వైఎస్ఆర్ SU,మాలతోటి నరేష్, దళిత నాయకులు ఈ పూరి ఆంజనేయులు, కొండయ్య, తిమ్మయ్య, ప్రసాద్, వేకటేష్, అంజి వగల్ల, తదితరులు పాల్గొన్నారు.




నిరసన తెలుపుతున్న దృశ్యం

## హిందూ బంధువుల కార్తీక వనభోజన మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

### ఈనెల రెండవ తారీఖున వైభవంగా ప్రారంభం కానున్న కార్తీక వనభోజన మహోత్సవం





బద్వేల్ అర్బన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని మొట్టమొదటిసారిగా ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ రెండవ తారీఖున ఆదివారం హిందూ బంధువుల కార్తీక వనభోజన మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ శంభూ ప్రసాద్, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే,వి సుబ్బారావు,ఆవోప సెక్రెటరీ సి,వి నాగేశ్వరరావు, పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి, అశోక్ రెడ్డి, రామయ్య తో పాటు పలువురు గురువారం పలువురు నాయకులకు అధికారులకు హిందూ సోదరులందరికీ ఆహ్వాన పత్రిక అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ మృత్యుంజయ ఆలయంలో గణపతి పూజ శివునికి రుద్రాభిషేకం విశేష పూజలు ఉదయం 6 గంటలకు జరుగుతాయని అనంతరం భక్తులకు ప్రత్యేక అలంకారము స్వామివారి దర్శనం ఉంటుందన్నారు, అలాగే ఓంకార క్షేత్ర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అనంతగిరి ఆలయాల ప్రాంగణం నందు హిందూ బంధువుల కార్తీక వనభోజనం మహోత్స వం కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు బద్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ కూడా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పలువురికి ఆహ్వానం ఫలికారు,అభివృద్ధి కార్యక్రమాలు ధార్మిక కార్యక్రమాలు చేయుటకు అంతేగాక ప్రముఖమైన ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుటకు ఓంకారంలో ఒక హిందువుగా బంధువుగా ప్రతి ఒక హిందూ బంధువులు అందరూ ఆర్థికంగా సహాయ సహకారాలు అందజేయాలని వారు కోరారు, కార్తీక వనభోజనం మహోత్స వంలో భాగంగా స్వామి తురియానంద సరస్వతి అధ్యక్షులు చిన్మయ మిషన్ శ్రీ లలితా పంచాయతన దేవాలయం కడప వారిచే ఆధ్యాత్మిక, ప్రవచనం కలదు, అలాగే శ్రీకరి నృత్యాలయం కడప వారిచే నంది అవార్డు గ్రహీత కళ్యాణి బృందంచే భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు కలవు అనంతరం అందరికీ కార్తీక వనభోజనం మహోత్స వం కలదు కావున ఈ కార్యక్రమంలో పట్టణ పరిషత్ ప్రాంత ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## అబుబకర్ మృతికి నివాళి

బద్వేల్ అర్బన్, అక్టోబర్ 30 ,ప్రభాతవార్త

ఆవాజ్ రాష్ట్ర నాయకులు ఆబుబకర్ మృతి ముస్లిం, మైనార్టీలకు తీరని లోటనీ ఆవాజ్ కమిటీ కడప జిల్లా అధ్యక్షులు పి. చాంద్ బాషా ,బద్వేల్ పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్,అబ్దుల్ సత్తార్ ,ఎస్,అన్వర్ భాషలు పేర్కొన్నారు. గురువారం బద్వేలు పట్టణ ఆవాజ్ కార్యాలయం నందు ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో ఆవాజ్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ.. తుఫాన్ కారణంగా విద్యుత్ షాక్ కి గురై అబుబకర్ మరణించడం జరిగిందనీ, కర్నూలు ఉభయ జిల్లా గా ఉన్నప్పుడు నుండి ఆవాజ్ కమిటీ నాయకునిగా పనిచేస్తూ ముస్లిం ప్రజల హక్కుల కొరకు ముస్లింలకు పేద వారికి ఆర్థికంగా అన్ని విధాలుగా సేవా కార్యక్రమా నిర్వహిస్తూ హిందూ ,ముస్లిం లు ఐక్యతగా ఉండాలని నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు. అలాగే ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ ఫోరం ఆవాజ్ కమిటీని నంద్యాల జిల్లాలో అభివృద్ధికి కృషి చేశారనీ, అనేక ఆటుపోట్లను తట్టుకొని నందికొట్కూరు నుండి కర్నూలు జిల్లా కేంద్రానికి వెళ్లి జిల్లా కేంద్రంలో ఉంటూ ఆవాజ్ ఉద్యమాలు నిర్వహించారన్నారు .అంచెలంచలుగా అభివృద్ధి చెందుతూ రాష్ట్ర నాయకునిగా కావడం జరిగినది ఆ తర్వాత రెండు జిల్లాలు ఏర్పడినప్పుడు నంద్యాల జిల్లా అధ్యక్షులుగా నంద్యాల జిల్లా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినదన్నారు. పేద ముస్లింల కొరకు మధ్యతరగతి అన్ని వర్గాల ముస్లిం ప్రజల హక్కుల కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ముస్లిం వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారు అటువంటి నాయకుడు విద్యుత్ షాక్ తో చనిపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు కే బి.రసూల్ . ఖాజా గౌస్, మహమ్మద్ అలీ, భాష, మాబు, అన్వర్ పాల్గొన్నారు.




## మాజీ సీఎంను పులి సునీల్, సుధాకర్..

కడప కార్పొరేషన్ అక్టోబర్ 30 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ సిపి ఎస్సి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వైకాపా రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు సుధాకర్ లు వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పులిసునీల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వచ్చాక ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ వర్గాల వారికి అన్యాయం చేస్తుందని విమర్శించారు. వైసిపి నాయకులపై సానుభూతిపరులపై దాడులు ఎక్కువయ్యాయని చెప్పారు. దళితుల పైన అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని టిడిపి నాయకులకు బుద్ధి చెప్తారని తెలిపారు.



పూర్తిగా నిండిన చెరువు

## అన్ని ఏర్పాటు పూర్తి చేయండి : కలెక్టర్

కడప అక్టోబర్ 30, ప్రభాతవార్త

నవంబర్ 2 తేదీ జరిగే బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్స వ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్స వ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అధికారిక ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకొని మాట్లాడుతూ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికారులను. ఆదేశించారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి పి బ్రౌన్ ప్రాంగణం నందు నిర్వహించనున్న గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్స వ కార్యక్రమంలో ఆయన నవంబర్ రెండో తేదీన పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా స్వాగత ఏర్పాట్లు, కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అలాగే కాన్వాయ్ లో కచ్చితంగా 108 వాహనం,మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీవోను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులందరూ జానమద్ది సాహితీ పీఠం వారితో సమన్వయం చేసుకుంటూ, ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఇర్విన్,కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఇతర శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

